# న్యూస్-9®

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com

# మహబూబ్ నగర్

22 సోమవారం, సెప్టెంబర్ 2025 పేజీలు 02


## బతుకమ్మ సంబరాలు జాగృతి విద్యాలయంలో తొలిరోజే ఎంగిలిపూల బతుకమ్మ

**న్యూస్9, సెప్టెంబర్ 21(ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో):**

ఒక్కేసి..పువ్వేసి.. చందమామ..ఒక్క జాములాయే చందమామ.. రామ రామ ఉయ్యాలో.. రామనే శ్రీరామ ఉయ్యాలో అంటూ మహిళల పాటలతో సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరానంటాయి . పెబ్బేర్ మున్సిపాలిటీ కేంద్రంలో జాగృతి విద్యాలయంలో ప్లే స్కూల్ లో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి పెబ్బేర్ జాగృతి విద్యాలయం రంగురంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలతో విద్యార్థులు కోలాటాలు మహిళలు ఆటలు ఆడుతూ బతుకమ్మలాడారు, విద్యార్థులతో కలిసి రావణాసుని దిష్టి బొమ్మను దహనం చేసి బతుకమ్మ సంబరాలు అంబరానంటాయి.



# వనపర్తిలో సెపక్తక్రా క్రీడలు నిర్వహించడం

# గర్వకారణం



**– క్రీడారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేయూత – విద్యాపర్తి వనపర్తిని క్రీడాపర్తి గా తీర్చిదిద్దుతాం – సెపక్తక్రా క్రీడల ప్రారంభోత్సవంలో వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి**

**న్యూస్9, సెప్టెంబర్ 21(ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో)**

ఇతర రాష్ట్రాలలో ఉన్న సెపక్తక్రా క్రీడా పోటీలు వనపర్తిలో నిర్వహించుకోవడం గర్వకారణం అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. ఆదివారం వనపర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో 11వ ఇంటర్ డిస్టిక్ సెపక్తక్రా క్రీడా పోటీలను జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సెపక్తక్రా క్రీడల అసోసియేషన్ అధ్యక్షులు బండారు శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షత వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో క్రీడాకారులను ఉద్దేశిస్తూ ఎమ్మెల్యే ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడాకారులకు ఏ విధమైన సహాయక సహకారాలు కావాలన్నా హైదరాబాద్ లోని క్రీడా ప్రాధికార సంస్థకు వెళ్లి అడుగుతే ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వం వనపర్తి జిల్లాకు స్పోర్ట్స్ స్కూల్ మంజూరు చేసిందని





అదేవిధంగా పెద్దమందడి. ఖిల్లాఘనపురం మండలాలకు మినీ స్టేడియం శాంక్షన్ చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర క్రీడా పాధికార సంస్థ చైర్మన్ కొత్త కాపు శివసేనారెడ్డి కి ధన్యవాదములు చెప్పారు. జిల్లా కేంద్రం సమీపంలో 9 ఎకరాలలో క్రికెట్ కోసం స్థలాన్ని కేటాయిస్తున్నట్లు వనపర్తి స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. అనంతరం రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ కొత్త కాపు శివసేన రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు క్రీడారంగానికి 800 కోట్ల రూపాయలను కేటాయించిందని అన్నారు. రాష్ట్రంలో క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయికి తీసుకు వెళ్లేందుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఆయన ఈ సందర్భంగా అన్నారు. అదేవిధంగా సెపక్తక్రా క్రీడలకు సంబంధించి బాల్స్ కొనుగోలు చేసేందుకు కొంత ఇబ్బందులు ఉన్నట్లు తెలిసిందని ఎందుకోసం అట్టి క్రీడాకారులకు అసోసియేషన్ ఆధ్వర్యంలో నివేదికలు పంపిస్తే మలేషియా నుంచి సెపక్తక్రా బంతులను (బాల్స్) చెప్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. క్రీడాకారులకు కావలసిన అన్ని సదుపాయాలను కల్పిస్తామని క్రీడాకారులు అత్యుత్తమంగా క్రీడారంగంలో రాణిస్తూ మెడల్స్ తీసుకోవడమే కాకుండా లక్ష్యంగా పెట్టుకొని క్రీడల్లో అంతర్జాతీయ స్థాయిలో ముందు ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. నేటి యువత మాదకద్రవ్యాలకు బానిస కాకుండా ఇతర రాష్ట్రాలలో ఉదయం సాయంత్రం వేళల్లో యువకులు క్రీడలకు సమయం కేటాయిస్తూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలలో ప్రతిభక కనపరుస్తున్నారని శివసేనారెడ్డి యువతకు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. క్రీడా రంగానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తామని క్రీడా రంగాన్ని బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ఆయన క్రీడాకారులకు సూచించారు. చిత్రంలో తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీస్ చైర్మన్ కొత్త కాపు శివసేనారెడ్డి. వనపర్తి స్థానిక శాసన సభ్యులు తూడిమేఘారెడ్డి. సెపక్తక్రా అసోసియేషన్ ఉమ్మడి జిల్లా జిల్లా అధ్యక్షులు బండారు శ్రీనివాస్ గౌడ్. వనపర్తి జిల్లా క్రీడల అధికారి సుధీర్ రెడ్డి. శ్రీనివాస్ రెడ్డి. సెపక్తక్రా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సెక్రెటరీ పబ్బ భాస్కర్ గౌడ్. తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి పెబ్బేరులో శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు ప్రారంభం ఆలయ కమిటీ సభ్యులు

**న్యూస్9, సెప్టెంబర్ 21(ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో):**

శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి ఆలయం నందు శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభ మవుతున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఉదయం అమ్మవారికి అభిషేకాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలం కరణలో అమ్మవారు దర్శనం ఇవ్వ నున్నారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మొదటిరోజు ఉదయం 9 గంటలకు గణపతి పూజ, పుణ్యాహావచనం,కలష స్తపన, రక్షకంకణం ధారణ, అఖండ దీపస్తపనం, అలాగే ఉదయం 10 గంటలకు "చండీ హెూమం" కార్యక్రమాలు ఘనంగా నిర్వహించ బడుతాయని తెలిపారు. అనంతరం మధ్యాహ్నం "అన్నప్రసాద వితరణ"ఉంటుందని తెలి పారు. సాయంత్రం 6 గంటలకు శ్రీ లలిత సహస్ర పారాయణం, శ్రీదేవి ఖడ్గమాల సహిత కుంకుమార్చన నిర్వహిస్తున్నారు. తదనం తరం తీర్థ ప్రసాదాలు, "అల్పాహార" కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.



# అఖిలకు వనపర్తి జిల్లా స్వేరో కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం

**న్యూస్9, సెప్టెంబర్ 21(ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో):**

వీపనగండ్ల గ్రామానికి చెందిన ఎ.రాజు తనకు పెళ్లి అయిన ఐదు సంవత్సరాల తను వికలాంగుడిగా మారాడు. తాను విద్యలోని ఎన్నో విజయాలు సాధించాలనుకున్నటువంటి కళ కళగానే మిగిలి పోయింది. రాజు యొక్క కలలను అతని కూతురు ద్వారా నెరవేర్చు కోవాలని. ఒకటవ తరగతి నుంచి నాలుగో తరగతి వరకు స్థానికంగా ఉన్న విపనగండ్ల స్కూల్లో చదివించాడు. డాక్టర్ ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ గురుకుల సెక్రటరీగా ఉన్నపుడు గురుకుల పాఠశాలలకు ఐదవ తరగతి ఎంట్రన్స్ ఎగ్జామ్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఆ యొక్క నోటిఫికేషన్ అఖిలను అప్లై చేపించాడు. మొదటిసారి ఎంట్రెన్స్ టెస్ట్ లో పాసై కమ్మదనం గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యను అభ్యసించి పాఠశాలలో 10 తరగతి పాసై, అదే సోసెల్ వెల్పర్ బుద్దారం గురుకుల ఇంటర్ జూనియర్ కాలేజీలో అడ్మిషన్ పొంది. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించింది. అఖిల తన తండ్రి యొక్క కళ నిరవేర్చాలని కళాశాల అధ్యాపకుల సలహాతో ఎంబిబిఎస్ తన లక్ష్యంగా పెట్టుకొని, ఇంటర్మీడియట్ లో మంచి మార్కులు సాధిం చడంతో పాటు తన చిన్న తనంలో తన నాన్న పడిన కష్టాలను చూసి గౌల్దొడ్డి లో నీట్ కోచింగ్ తీసుకొని ఎంట్రెన్స్ ఎగ్జామ్ వ్రాసి మంచి ర్యాంక్ సాధించింది. వనపర్తి జిల్లాకు చెందిన అఖిలకు వనపర్తి జిల్లాలోనే



ఎంబిబిఎస్ మెడికల్ కాలేజీలో సీటు రావడం ఆనందంగా భావించి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ సన్మాన కార్యక్రమంలో వనపర్తి జిల్లా స్వేరో నాయకులు మాట్లాడుతూ విద్యలోని విద్యకు దూరమైనటువంటి ఎంతోమంది విద్యార్థులకు అఖిల ఆదర్శనీయమని, నిరుపేద కుటుంబంలో పుట్టి అక్షరమే ఆయుధంగా పెట్టుకుని అక్షర జ్ఞానాన్ని పెంపొందించుకోవడమే నిజమైన విద్యార్థి లక్షణాలు అన్నారు. జిల్లా స్వేరో నాయకులు ఈ సన్మాన కార్యక్రమంలో వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి పరమల ప్రకాష్ స్వేరో, వైస్ ప్రెసిడెంట్ తోలు రామకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ కేతాపగా మధు, జాయింట్ సెక్రెటరీ వి.మహేష్, జిల్లా కార్యనిర్వాహక సభ్యులు రామచంద్ర స్వేరో, జిల్లా స్వేరో సీనియర్ నాయకులు వేణు, మీసాల నాగరాజు, బాలరాజు స్వేరో, అంజి స్వేరో, మహేష్ స్వేరో నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలకున్యాయం కోసం పోరాడేదే ఎర్రజెండా: రమేష్

**న్యూస్9 సెప్టెంబర్ 21(ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో):**

అణగారిన ప్రజలకు న్యాయం కోసం పోరాడేదే ఎర్రజెండా అని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్ అన్నారు. ఆదివారం పంజాబ్ రాష్ట్రం చండీగర్లో ఈరోజుసిపిఐ 25వ జాతీయ మహాసభల ప్రారంభం సందర్భంగా వనపర్తి సిపిఐ ఆఫీస్ వద్ద సిపిఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సంఘీభావ సమావేశం నిర్వహించారు. సంఘీభావం తెలుపుతూ ఆఫీస్ వద్ద అరుణ పతాకాన్ని జిల్లా కార్యవర్గ సభ్యురాలు మాజీ సర్పంచ్ కళావతమ్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో సిపిఐ కి వందేళ్ళ పోరాట చరిత్ర ఉందని, మరే పార్టీకి లేదన్నారు. స్వాతంత్ర్య పోరాటం, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, ప్రత్యేక తెలంగాణ సాధన పోరాటంలో సిపిఐ కీలకపాత్ర పోషించిందన్నారు. దున్నేవాడికి భూమి, పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రుణమాఫీ, న్యాయమైన కూలి రైతుకు గిట్టుబాటు ధర నిరుద్యోగులకు ఉద్యోగం ఉపాధి కోసం పోరాడుతూ పేదల గొంతుకగా పనిచేస్తోందన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన 11 ఏళ్లలోపేదల కోసం చేసిందేమి లేకపోగా వారి హక్కులను హరించిందన్నారు.లేబర్ కోడ్లు తెచ్చి కార్మికులను, నల్ల సాగు చట్టాలు తెచ్చి రైతులను ఇబ్బందులు పాలు చేసిందన్నారు. ఇప్పుడు రైతులకు



యూరియా ఇవ్వకుండా వేధిస్తోందన్నారు. పేదరికం నిరుద్యోగంతో ప్రజలు అల్లాడుతుంటే గుడుల పేరుతో మతం పేరుతో రాజకీయం చేస్తోందని ప్రజలు సంఘటితమై తిప్పి కొట్టాలన్నారు.వందేళ్ళపోరాట చరిత్ర కలిగిన సిపిఐ బిజెపికి వ్యతిరేకంగా పోరాడుతోందని ప్రజలు కలిసి రావాలని కోరారు.సిపిఐ 25వ జాతీయ మహాసభల స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాలకులపై పోరాటానికి సిద్ధం కావాలని కోరారు.జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ,కృష్ణవేణి, గోపాలకృష్ణ, జయమ్మ, చిన్న కుర్మయ్య,లక్ష్మీనారాయణ, శివ,వంశీ, శిరీష, శ్రీదేవి,భూమిక, తదితరులు పాల్గొన్నారు.

# చింతలకుంట ఆంజనేయ స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం

**న్యూస్9, సెప్టెంబర్ 21(ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో):**

ఆదివారం అమావాస్య పురస్కరించుకుని పాతపల్లి చింతలకుంట ఆంజనేయ స్వామి భక్తులు ఆదివారం అమావాస్య నుంచి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. పెబ్బేరు మండల పరిధిలో పాయపల్లి చింతకుంట ఆంజనేయస్వామి ఆలయంలో ఆదివారం అమావాస్య సందర్భంగా పాతపల్లి గ్రామానికి చెందిన కావలి సురేష్ దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించగా అమావాస్య రోజున భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# చాముండేశ్వరి వృద్ధాశ్రమం నందు వృద్ధులకు ఉచితంగా ఒక నెలకు సరిపడే కిరాణా సామాగ్రి వితరణ

### ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, డాక్టర్ రావుల రవీంద్రనాథ్ రెడ్డి కి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చాముండేశ్వరి వృద్ధాశ్రమం వృద్ధులు

### చాముండేశ్వరి వృద్ధాశ్రమం నిర్వాహకురాలు వెంకటేశ్వరమ్మ

**న్యూస్9, సెప్టెంబర్ 21(ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో):**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవం, బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు అలంపూర్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ రావుల రవీంద్రనాథ్ రెడ్డి జన్మదిన సందర్భంగా సేవ పక్షం-2025 కార్యక్రమంలో భాగంగా బిజెపి మహబూబ్ నగర్ జిల్లా ఉపాధ్యక్షులు, కొత్తకోట మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కొమ్ము భరత్ భూషత్ చేతుల మీదుగా వనపర్తి జిల్లా కేంద్రంలోని చాముండేశ్వరి వృద్ధాశ్రమం నందు వృద్ధులకు ఉచితంగా ఒక నెలకు సరిపడే కిరాణా సామాగ్రి వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చాముండేశ్వరి వృద్ధాశ్రమం నిర్వాహకురాలు వెంకటేశ్వరమ్మ వృద్ధాశ్రమంలోని వృద్ధుల అందరి తరపున ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, డాక్టర్ రావుల రవీంద్రనాథ్ రెడ్డి కి హార్దిక జన్మదిన శు భాకాంక్షలు తెలియజేస్తూ వృద్ధాశ్రమం నడపడానికి సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ము భరత్ భూషణ్, వనపర్తి యువమోర్చా నాయకుడు రాము, కొత్తకోట యువ మోర్చా నాయకుడు కిట్టు తదితరులు పాల్గొన్నారు.

